## నగరిలెక్కల అలజడి.

ఈ కాగితము లేమిటి? రైతులు శిస్తులు చెల్లించి 'రసీదు' నకరిన లెక్కలు లేక' చేకానజమరేక, చెల్లించనివారి నకరు పంచాలుపైకి రిపోర్టులమపంపి దావాలు చేసి, వారిపంనకములో డిక్రీలుపొందిలాక్కోనుయుంచు ముటకుగాను పంపిన వారంటులు, ఆ గ్రామములోని రైతుల కాగితముల కొన్నిటిని తీసికొని వానిని చూచి, ఆ పేర్లుగల రైతులెవ్వరి వారంటులొచ్చినవి ఖర్చులతోకూడా పైకము చెల్లించవలెను. జాయింటుపట్టాలు యీ జమీందారి గ్రామములలో ఎక్కువ. పేర్లు యీనాటివారి పితామహులవి. ఒకరు పైకముకట్టి, మరొక భాగస్తుని కట్టవలెనని చెప్పిన దావా, ఉభయుల పైనకీ. పైకముచెల్లించనివారు గ్రామములో నుండుటలేదు. అందుచేత చెల్లించినవాని యాస్తి జప్తి.

రైతు వినయవిధేయతలతో తాను పయికం చెల్లించియుంటినని, తన భాగస్తుడు చెల్లించని లోపముచే దావాకుపోయెనని కాళ్లు పట్టుకొని, తన్ను క్షమించవలెనని ప్రార్థించును. అట్లు మన్నించుటకు వీలులేదు. తాను పయికముకట్టి తన భాగస్తుపై దావాచేసి వసూలు చేసుకోవలెనని చెప్పి, వాని యావుతో, దొడ్డితో, మొద్దుతో జప్తిచేయును. అట్టి తరుణములో నా భాగస్తుడు గ్రామము చేరుట తటస్థించును. తానును పయికమును కట్టితిననియూ, బాకీ లేదనియూ చెప్పును. పాత రసీదుకట్టలేమైన మన్నదొంతల తెచ్చి పంచుల ముందుపడవేయును. పంచులు సావధానముగ నవి చూచి, తాను పయికముకట్టినట్లు రసీదుండగలదు. కాని ఆ పయికమును, మల్లయ్యకొడుకు యల్లయ్య పేర జమకట్టబడియున్నది. కావున మరొకమాటు కట్టకతప్పదనును. దూడేమ్మనో, పెండ్లాము మెడలోని పుస్తెనమ్మనో ఆ పయికముకట్టి, జవానునంపును.

## రైతుకు ఒక 'చెట్టుకొమ్మ'కూడ హక్కు లేదు.

తోటలు, భూములు, రైతులవి. కాని పండు ఫలితములో నొకభాగము మాత్రమే రైతుది. రాళ్లు చెట్లుచేమలపై రైతులకధికార క్షేమ మాత్రము లేదు. ఒకకొమ్మ కావలయునన్నను అధికారి నాశ్రయించవలసినదే. కొండవారగు వంటకట్టెపై నధికారము కూడవారిదె. వారి నాశ్రయించక పొయిలోని పిల్లి లేవదు. అందుచేత సంవత్సరమున కొక మొత్తముగా నిట్టి సహాయము చేర్చగలిగినందులకు వంటుదారుగారికి కట్నము సమర్పించవలయును. ఎవరైన నొకడు చెల్లించనియెడల నాతడొక చెట్టును కొట్టెను. పర్మిటులేదని ఆరైతుపై రిపోర్టు. అందుపై కేసు, జరిమానా. ఇది దానిఫలితము. ప్రతి గ్రామమునను పుల్లరిచీటీలుండును. వానిలో గొడ్లుగోదలు మేసిన వానికిపన్ను. అదియూ పాళెపత్తగారికి చెల్లించవలసిన కట్నముక్రిందనే లెక్క. చెల్లించనిచో, మరునిమిషముననే పశువులు బందిలిదొడ్లలో పోవును. ఇవి నరసమృత్తులలో కొంతభాగము వినయమైన చెప్పనక్కరలేదు. ఇట్టివెన్ని రోగములవు.

## జమీందారుల కర్తవ్యము.

అక్రమ కృత్యములవాపుటకై, అధికారులకు, సిబ్బందులకును ఎక్కువ వేతనములనిచ్చి, వారికిచ్చియుండు సౌకర్య సహితములైన యధికారముల నూడలాగి, జమీందారులు తమ గ్రామములోని రైతుల కష్టసుఖముల విచారించి, ఎక్కువ నీటి సదుపాయములు యేర్పరచినగాని రైతులు సుఖపడరు. రైతులు సుఖముండినగాని జమీందారులకు సౌఖ్యములేదు. తమ కార్యములో నెక్కువ శ్రద్ధతో విచారించినగాని అధికారులు భయభక్తులతో పనిచేయరు.

## ప్రాథమిక విద్య.

### దరిశిడివిజను—1928–29 సం॥ రం.

1921 సంవత్సరములో గవర్నమెంటు వారిచే లెక్కింపబడిన జనాభాలెక్కలను బట్టి చూడ, నెల్లూరుజిల్లాలోని జమీందారి తాలూకాలలో నొకటగు దరిశిడివిజనుగూర్చి యీ క్రింది విషయములు తెలియుచున్నవి.

దరిశిడివిజను గవర్నమెంటువారి లెక్కప్రకారం వెంకటగిరిగానున్నను జమీందారివారి లెక్కను రెండు తాలూకాలుగా విభజింపబడియున్నది (1) దరిశితాలూకా:—ఈ తాలూకా హెడ్‌క్వార్టరు దరిశిగ్రామమునకు 7 మైళ్ళ దూరమునందుండు పొతకమూరను గ్రామము. (2) కోటతాలూకా—ఈ తాలూకా కార్యస్థానము కనిచేరు—దరిశికి 12 మైళ్లు దూరమున నున్నది. రైలుమార్గము ఒక్క దరిశిడివిజనులోనుండు గ్రామముగాక పొదిలిడివిజనుకు సంబంధించిన, తిర్లపాడు వగయిరా గ్రామములును నీ తాలూకాలో చేర్పబడియున్నవి.

ఇందుదహరింపబడిన లెక్కలు గవర్నమెంటువారి డివిజనుబట్టియే తయారుచేయబడినవి.

ఈ డివిజనులో లెక్కకు 137 గ్రామములున్నవి అందు 17 గ్రామములు నిర్జనమమైనవి. వానినే చేచరాకులని చెప్పుదురు. పోగా మిగిలినవి. 120

| | |
|---|---|
| వసతిగృహములు, | 18074. |
| నివసించు జనులసంఖ్య. | |
| పురుషులు, | 47299. |
| స్త్రీలు, | 46748 |
| మొత్తము. | 94047. |
| వీరిలో హిందువులు, | 76021. |
| మహమ్మదీయులు, | 5462 |
| క్రైస్తవులు, | 11967. |
| ఇతరులు. | 597. |

పైనుదహరించిన 120 గ్రామములను జనాభానుబట్టి యీ క్రిందివిధముగ భాగింపవచ్చును:—

| | | |
|---|---|---|
| (1) వెయ్యికిపైన జనాభాగల గ్రామములు | | 28. |
| (2) 500 పైన వెయ్యికిలోపు | ,, | 43. |
| (3) 200 పైన 500 లోపు | ,, | 34. |
| (4) 200 లకు తక్కువ జనసంఖ్యగలవి | | 15. |
| | | 120 |

ఈ గ్రామములలోని విద్యావిషయములను గూర్చి విచారింతము. (1) వెయ్యిమందికి పైబడిన గ్రామము లన్నింటిలోను ప్రాథమిక పాఠశాలలు గలవు.

(2) రెండవతరగతి గ్రామములలో 41 గ్రామములలో మాత్రమే బడులున్నవి.

(3) మూడవతరగతి గ్రామములలో నాలు గ్రామములలో మాత్రము బడులులేవు.

(4) నాల్గవతరగతి పల్లెలలో పది గ్రామములలో బడులులేనట్లు తెలియుచున్నది. మొత్తముమీద 15 గ్రామములలో బాలుర విద్యకుగా వసతులున్నట్లు తోచదు.

ఈ డివిజనులో మొత్తముమీద 1928-29 సంవత్సరం ఆఖరుకు 131 బడులుమాత్రము పనిచేయుచుండినవి. వానిలో 26 కనిగిరితాలూకా బోర్డువారి యాధీనములోనివి. మిగతవి నెల్లూరుజిల్లా విద్యా పరిపాలక సంఘమువారిచేత ద్రవ్యసహాయము బొందునవి. వీనిలో 12 మాత్రమే రాత్రిబడులు.

పాఠశాలలను మతములవారిగా విభజించి చూచిన నీ క్రిందవిధముగా తెలియుచున్నది.

| మతము. | | బడులసంఖ్య. | చదువువిద్యార్థులు బాలురు. | బాలికలు. |
|---|---|---|---|---|
| (1) బోర్డువారి యాధీనమున:— | | | | |
| మహమ్మదీయులు, | | 2 | 91 | 11 |
| ఆది ఆంధ్రులు. | | 1 | 19 | 11 |
| ఇతరులు. | | 23 | 911 | 69 |
| | | 26 | 1021 | 91 |
| ద్రవ్యసహాయమును బొందునవి:— | | | | |
| | పగటి | 1 | 20 | |
| మహమ్మదీయులు | రాత్రి | 1 | 32 | |
| ఆది ఆంధ్రులు—మిషను వారి యాధీనము | పగటి | 7 | 141 | 120 |
| ,, స్వంతము | పగటి | 31 | 615 | 232 |
| | రాత్రి | — | — | — |
| ఇతరులు. | పగటి | 54 | 1293 | 164 |
| | రాత్రి | 11 | 225 | — |
| | | 105 | 2327 | 516 |

పై నుదహరించిన 131 బడులలోను 59-కి మాత్రమే స్వంత భవనములుగలవు. 66 బాడుగ యిండ్లలో నుంచబడినవి. 5 సత్రములు చావడీలలోనుంచిరి. ఒకటి మాత్రము యజమానుని యింటిలోనున్నది.

మొత్తముచదువు బాలబాలికలు 8348/607-కి 1889/435 గురు వకటవ తరగతిలోను, 634/73 రెండవ తరగతి, 436/41 మూడవ తరగతి, 241/21 నాల్గవ తరగతి మిగతవారు 5 మొదలు 8-వ తరగతులలోను చదువు చున్నారు.

(10-వ పుట చూడుడు.)

# కవి బంకిమ చంద్రుడు

అరవింద యోగి ప్రణీతము.

[శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు విశ్వభారతి]

పురాతన కాలము నుండియు గౌరవాన్వితమై ఎవ్వలేని కీర్తిని గడించిన మన జాతియొక్క గతించిన ఔన్నత్యముల గూర్చి తలపోయుచు పూర్వకాలపు ఋషులు మన నాగరికత మన ఉన్నత భావముల యీశ్వర ప్రేరితులైన సృష్టికర్తలనియు, మన పౌరుష యుగమునకు వారు ఒక ఆశ్చర్యకరమగు విషయమనియు, దుర్భరేష్ట ప్రపూర్ణమగు యీ ప్రస్తుతకాలమున క్రమేపి దుర్బలులగుచున్న మనమధ్య వారికి జన్మింప జాలరనియు పెక్కుమంది విశ్వసించుచున్నారు. ఇది బొరతప్పు అభిప్రాయము. మున్నాటికిని తప్పుటభిప్రాయము. మనది శాశ్వతమగు భూమి, మనము శాశ్వతమగు ప్రజలము. మన మతము శాశ్వతముగ నుండునది. దీని బలము ఔన్నత్యము, పవిత్రత కొలది కాలమున మాటునడి ప్రకాశింప జాలక పోవచ్చునుగాని బొత్తిగ నశించి కాంతిహీనమై ఒక నిమిషమాత్రమునకు గూడ పోజాలవు. వీరును, ఋషి ముని ప్రముఖ భరతభూమియొక్క నైసర్గిక ఫలములు. వీరు జన్మలాభమును పొందని యుగమే లేదు. నవీన కాలపు ఋషులలో మనకు పునర్జీవనమును ప్రసాదించి నవ్యభారతమును కల్పించు వందేమాతర మను మంత్రము నొసగిన ఆ పురుష చంద్రుని నామముగూడ చేర్చవలయునని మనము తెలిసికొంటిమి.

ఋషికిని మునికిని తారతమ్యము గలదు. ఋషి జీవితము విశేషాంశమగు పవిత్రతచేగాని, ఆతని ప్రవర్తన, ఆదర్శ సౌందర్యముచేగాని గౌరవప్రదమై యుండక పోవచ్చును. స్థితినిబట్టి గౌరవనీయుడు కాకున్నను అతడు వెలిబుచ్చిన సందేశముచే గొప్పవాడగుచున్నాడు.

ఒక జాతికిగాని అఖిల ప్రజాసమూదాయమునకుగాని ఉత్సాహకరమును జ్ఞానయుక్తమునైన నొక సందేశము నివ్వవలసియుండను. ఈ సందేశపు పదములను ఉచ్చరింపజేయుటకు యితని వదనమును భగవానుడు యేరుకొనును. విఖ్యాతదృశ్యమును ప్రదర్శింప వలసియుండును. సర్వశక్తిమయుడగు యీశ్వరుడు యితని చక్షువుల తొలుత తెరచును. తాను పొందిన ఆసందేశమును తనకు ఒప్పజెప్పబడిన ఆదృశ్యమును తనలోని సకలశక్తిమేరకు ప్రపంచమునకు యితడు చాటును. పైనినుండి ప్రేరితుడై ఒక దివ్యక్షణమున మానవ అంతర ప్రకృతుల కదుపునటుల వారి మనములు సంక్షోభపడునటుల వారి హృదయముల వశపరచుకొని సహాధారణపు సమయములవారికి అశక్యమగు కార్యముల చేయుటకు ప్రోత్సహించునటుల ఆసందేశమును ఆదృశ్యములోని పదములను పలుకుట మాత్రమే యితని కార్యము అతడు జన్మించినది అందుమాత్రముల. ప్రకటించుటకే అమంత్రప్రకటన నియమితుడు ఆ ఉత్కృష్టపురుషుడే.

బంకిమ చంద్రుని నామమును నేడును మనము ఆరాధింపుట ఎందుల కొరకు? అతడు మనకొసగిన సందేశమెద్ది? అతడు యేదివ్యదృశ్యమును కాంచి మనముగూడ చూచునటుల సాధ్యపడెను. అతడు గొప్పకవి. మధుర భాషాధిపతి కల్పనాలోకమున సొంపగు లలితమగు స్వప్నప్రతిమల సృష్టికర్త కవియనిగాని శైలి కారకుడనిగాని నవలారచయిత కాదు. వంగభూమి నేడు అతనిని గౌరవించుట భావిసాహిత్యవిమర్శకుడు కపాలకుండల విషవృక్షము కృష్ణకాంతుని మరణశాసనములు అతని కళాన్విత ఉత్కృష్ట గ్రంధములుగ గణింపవచ్చు. దేవి చౌధురాణి ఆనందమఠము కృష్ణచరిత్రము ధర్మతత్వముల వాటివాటి కుచితమగు స్తోత్రముల పలుకవచ్చును. కాని యిడపటి గ్రంధముల గ్రంధకర్త బంకిమచంద్రుడే సృష్టికారకులైన ఉత్కృష్ట గ్రంధములనొరచయిత బంకిమునికన్న నవ్యభారత నిర్మాణ కారకులలో నొకడుగ లెక్కింపబడుచున్నాడు. ప్రథమ బంకిమచంద్రుడు కవిశైలి ప్రభువు మాత్రమే. తర్వాత బంకిమ చంద్రుడు భవిష్యద్వక్త జాతి నిర్మాతయాయెను.

కవి, శైలి కారకుడుగను బంకిమ చంద్రుడు సమస్తభారత వర్షమునకును, లేక వస్త్రరూపముగ సమస్తభారత వర్షమునకును—మన దేశ నాయకత్వమును సంపాదించుటకు నిర్దేశితమును జాతీయ పునర్జీవనమును ఉచ్ఛస్థానమును నాక్రమించు నాంగ్లదేశమునకు ఉన్నతమగు జాతీయ ప్రాధాన్యతను నొసగు పనుల గావించి యున్నాడు. సాహిత్యఆత్మయొక్క అభిప్రాయములను, భావోద్రేకములను అనుభవములను ప్రకటించుట కనువగునట్టి, సంతృప్తికరమైనట్టి భాషలు యేర్పడకుండపోయిన యేజాతియు అభివృద్ధి పొందజాలదు, వాటికి శాశ్వత ఆకారము నొసగి. ప్రతినూతన ఉద్దేశ్యమును అతిత్వరితముగను, ప్రతివానిచే తరతమ్యమునకు గైకొనిపోవుచుండు భాష మిగుల ఆవశ్యకము, మనదేశీయాభివృద్ధి సమరమున ప్రథమశ్రేణిని గైకొనిన బెంగాలీలకు అట్టినిర్దోషమును, సంతృప్తికరమునగు భాషను దానముచేయుటలో బంకిమచంద్రుడు భారత వర్షమునకు చేసిన ప్రథమ సేవ విశదమగుచున్నది.

బెంగాలీభాషయొక్క విశుద్ధతను చెఱచుచున్నాడని అతనిని నిందించిరి. కాని పూర్వకవుల శుద్ధ బెంగాలియందు పురాతన అభిప్రాయముల గలిగి అభివృద్ధికి శాశ్వతమైన వంగభారతి హృదయము మాత్రమే కాన్పింపగలదు. జాతి విశాలమగుచున్నది మారుచున్నది. దానిని ప్రతిబింపజేయగల భాషగూడ విశాలమగుటకు మారుటకు అవకాశముగలదిగ నుండవలయును పండితుల గంభీర సారస్వతిక బెంగాలికి మారుగ పండితుల భాషయు, స్వచ్ఛమగు దేశీయపదములతో గూడిన శయిలియుగాని మిశ్రితమైన సహాధారణపుభాషను వాడుచున్నాడనియు అతడు తృణీకరింపబడినాడు కాని పండితుల బంగాళీబెంగాలీలబుద్ధికుశలతల యొక్క అభివృద్ధి నొందుచుండిన సనిపదను, నిత్య నూతనత్వమును, పరివర్తనశీలమును, దానిదుర్భర నిర్జీవభారము క్రింద అడిమి తలయెత్తకుండ చేసియుండెడిది, గంభీర వ్యాఖ్యానములను, పాండిత్య ప్రసంగముల నేగాక యితర విషయముల గూడ వ్రాయుటకు తగిన బెంగాలి మాకవసరముండెను. సంస్కృతము

యొక్క బలము గంభీరత్వమును సరళత్వమును, దేశభాష యొక్క మృదుత్వ మధురమగు పటిమను ఒకవైపునను, ఉచ్ఛధ్వని సహాకారమగు గంభీరత్వమును మఱియొక వైపునను చూపించు భాష మాకు కావలసియుండెను. బంకిమచంద్రుడు నా ఆవశ్యకతను గ్రహించి ఆలోచనను తీర్చుటకు ఉద్యమించెను:—వంగదేశము తనకు తాను పరిస్ఫుటముగా వ్యక్తపరచుకొనుటకు కావలసిన పరిస్థితుల నేర్పరిచెను.

తన దేశముయొక్క భవిష్యత్తు భాషావిషయిక ఆవశ్యకతను ఊహించిన రీతినే, రాజకీయ ఆవశ్యకతను గూడ ఊహించెను. మాగొప్ప గ్రంథకర్తలో మొదటివారగు 'బంకిం' అతనికాలమున ప్రచారములో నుండిన రాజకీయాందోళన కమనేరయొక్క సంకీర్ణత్వమును? నిరుపయోగమును తెలిసికొని తన లోకరహస్యము కమలాకాంతుని మరణశాసనము అనుపుస్తకములలో దయాహీనగ హేళన లేఖనముల వ్రాసి బహిర్గతపరచెను. కాని ధ్వంసమొనర్చు వ్యాఖ్యానములలో అతడు నాయిష్టుడు కాలేదు. దేశవిముక్తికై యెద్ది అవసరమో దాని యదార్థదృశ్యము చిత్రఫలకమురీతి కాన్పించుచుండెడిది. పైనుండివచ్చు క్షమతను క్రిందనుండి అంతకన్న నతిబల సత్తరమైన ప్రతీకారక్షమత ఎదుర్కొనవలయునని నిర్బంధ విధాన బలమును, విద్రోహ ఉత్తేజకమగు జాతీయబలముచే మార్కొనవలయునని గ్రహించెను. నీచశ్వాసములవలె గాక విలకే సరివంథ ననుసరించి ఆందోళన విధానమును సాగింపుడని అతడు నిర్ణయించెను. అతని దృశ్యములో కాన్పించుచుండిన మాత ద్విసప్తకోటి కరములలోను ఖరతలవాలముల దాల్చినదిగ అగుపడెడిది కాని భిక్షాపాత్రను పట్టినట్టుల కన్పట్టెడిది కాదు. ఆనందమఠము, దేవీ చౌదురాణిలలోని పాత్రలలోను, యితరపాత్రలలో స్ఫురించు నటులగను బలముయొక్క కఠోర ఆదేశమునే అతడు బోధించెను. శారీరక బలమునకు వెనుక యుండవలసిన నైతిక బలముయొక్క సరియగు దృశ్యము అతనికి స్వభావముగనే యున్నది. దేశమునకై సంపూర్ణ ఆత్మ—విసర్జనమగు విముక్తిపై సంపూర్ణ ఆత్మ—విశ్వాసమును ప్రేరేపించు త్యాగబుద్ధియే నైతికబలముయొక్క ప్రథమ సోపానమని కనుగొనెను.

అతని మాతృదేశము కొఱకు చిక్కులబడు కార్యనిర్వాహకులు, సమరసన్నిద్ధులందరును రాజకీయ బైరాగులు ఆమెకు చేయవలసిన సేవకన్న వారికి వేఱుదింకేదియు లేదు. ఇతర సకల విషయములను ఆమెకు చేయుపూజ ముగియునంతవరకు సరకుగొనువారు కారు. ఎవడు తన మాతృదేశముకన్న అధికముగా తన్నుతన భార్యను, బిడ్డలను, భోగములను ప్రేమించునో వాడు యదార్థమగు దేశాభిమాని కాడు. అతనిచే ఏపవిత్రమైన కార్యమును కావింపబడజాలదు. మరియు నైతిక బలమునకు ద్వితీయ సోపానము ఆత్మరక్షణలచే మనల మనము సరియగురీతి నేర్పరచుకొనుటయని అతని అభిప్రాయము ఈ సత్యముకే దేవి చౌదురాణీ తన కార్యసిద్ధికై పొందిన దీర్ఘ శిక్షణలోను, ఆనంద మఠములోని సమితియొక్క సుకఠోర నియమములలోను, ఆ పుస్తకములలోనే యందు పరిపూర్ణ శిక్షణ చిత్తరవులలోను గ్రంథకర్త వెల్లడిపరచెను. కడపట, నైతికబలపు తృతీయ సోపానము దేశాభిమాన ప్రపూరితమైన కార్యమునందు మత విషయక అభిప్రాయముల నిలుపుటగా నుండవలయునని వారి ఉద్దేశ్యము దేశాభిమానము:—యిదియే బంకిముని గ్రంథములలో అన్నిటికన్న మిన్నగ కాన్పించు ఉత్కృష్ట ఆదర్శము. దేవీ చౌదురాణి యందే దీనిని కల్పించియున్నాడు. ధర్మతత్త్వమునందు ఆ అభిప్రాయమును, కృష్ణ చరిత్రమునందు అన్ని విషయముల యభిరుచిగలిగి ఆదర్శప్రాయమగు కర్మయోగము యొక్క చిత్తరువును వర్ణించియున్నాడు. నిజదేశమునకు నిజజాతికి సేవచేయుట కర్మయోగము యొక్క మకుటమని ఒప్పుకొనక తప్పదు. ఆనందమఠమునందు యీ యభిప్రాయమే ప్రధానస్వరము రీతి వెలయుచున్నది. సంయుక్త భారతమునకు జాతీయగీతమై గౌరవింపబడుచున్న 'సుజలాం సుఫలాం' (ఆనందమఠము లోనిదే) అను రసవత్తరమైన భావగీతికయందు ఈ దేశాభిమాన మతమునకు పూర్ణత్వము సిద్ధించినది. ముక్తిమార్గమును మనకు చూపించి దేశాభిమాన మతమునొసగుట బంకిమచంద్రుడు మనభూమికి చేసిన రెండవగొప్పసేవ. మన జాతిని పునర్జీవమునకును స్వాతంత్ర్యమునకు గొంపోవుచున్న యీనూతన భావనయొక్క ఉద్దీపన కారకుడు రాజకీయ గురువు బంకిమ చంద్రుడే.

తన జాతికి బంకిము బాబు చేసిన మూడవ ఉపకారమే మన విస్మృతిపై యుండిన మాతృదృశ్యమును తిరిగి మనకు ప్రసాదించుట. మాతృదేశముయొక్క బుద్ధివిషయికమగు యీనూతన అభిప్రాయములోనే గొప్ప తేజము, శక్తిలేదు కేవలము స్వాతంత్ర్యమును మనస్ఫూర్తిగ వాంఛించుట మనకు ఉత్సాహకరమును, ఉత్తేజకరమగు విషయము కాజాలదు. తనపై దేశమునకు గూడ కొంతహక్కు గలదనియు అసలు స్వాతంత్ర్యము వాంఛనీయమైన విషయమనియు అభిప్రాయపడని భారతీయుడే వాడు సర్కారుతో సహకారము చేయువాడైనను మితవాదైనను అతివాదైనను ప్రస్తుత కాలమున లేడు. కాని అదిదేశహక్కుల ప్రశ్నమైనపుడు ఆచరణమునందు మనలో పెక్కుమంది దేశసేవను వరించరు. స్వాతంత్ర్య స్థాపనాభిలాషులు అధికముగనున్నను కొద్దిమంది మాత్రమే దానిస్థాపనకు వలయు ప్రయత్నముల సల్పుచున్నారు. స్వాతంత్ర్య ఆందోళనచేగాని దానిస్థానముగాని మనము స్వేచ్ఛకన్న ప్రియతరమని భావించుకష్టములు చెందునని మనము భయపడుచున్నాము. తాను కేవలము ఒక భూభాగము కొందఱి వ్యక్తుల సముదాయము మాత్రమే గాక దానికన్న విశేషమగు ప్రాధాన్యత తనకు గలదని మాతృప్రేమతో సుళివమగు ప్రబల దైవశక్తి సుందరాకారమును గైకొని మనస్సుపై ఆధిపత్యము చెలాయించుచు హృదయమును వశపరచుకొని నపుడు సర్వవ్యాపియగు మాఆరాధ నాతన్మయత్వమునను ఆపై నిరంతరసేవ ఉత్సాహమునందును ఎగా తుచ్ఛభయములు నాఅభిలాషలు అదృశ్యములు కాగలవు ఆవిశ్వసనీయమగు

[౧౦-వ పుట చూడుడు.]

జమీందారీ రైతు
27—7—1930
ఆదివారము

## ఔంధ సంస్థానమున ప్రజాస్వామ్యము.

మానవజన్మ స్వాతంత్ర్యవాదియు, విజ్ఞానసంపత్తుచే [illegible] బుద్ధులగు ఔంధ సంస్థాన సింహాసనాధిష్ఠితులు శ్రీమత్ బాలుసాహెబ్ ప్రతినిధి బి. ఎ గారి మహోదాత్త ఆశయములచే వారి ప్రజలకు సంస్థానపాలనమున సంపూర్ణ బాధ్యత ఒసంగబడినది. ప్రజాసంస్థలకు పేర్గాంచిన మైసూరు, నైజాం, బరోడా మొదలగు వాటి కంటె యీచిన్ని రాష్ట్రము స్వల్పతమకాలములోనే జన్మహక్కులనొసంగి స్వాతంత్ర్య దేవతను భక్తిమయముగ నారాధించుచున్నది. భారతీయులు ఒకశతాబ్దినుండి వాంఛించి ఆందోళనలు గావించి వివిధ త్యాగముల గావించి బడయనెంచిన బాధ్యతాయుత ప్రభుత్వమునే బాలుసాహెబ్ గారి పాలనములో కతిపయ వత్సరములకే వారి ప్రజలొందగలిగినది. తనవారిచే మన్ననలను బొంది దేవకల్పునిగా ఎన్నబడుచున్న యీపుణ్యాత్ముడుగదా ధన్యుడు!

రాజా సాహెబువారి మహోదాత్త సంస్కరణ ప్రవృత్తికి ప్రాతిపదిక వారివిద్యా సంస్కారమే! అందరి రాజుల వలె వీరు విద్యార్థికి భయపడు ఒజ్జ వద్ద గాక, బాలుని దేవునిగా ఎంచి అన్నము గూడ కలిపి నోటిలో బెట్టు బానిసలకంటె హీనులగు నగరిపిల్లల పరివేష్టితుడై గాని విద్య నభ్యసింపక సర్వసమత్వ వాతావరణమున భుజాలపై చేతులు వేసుకొని విహరించ గలిగిన సహపాఠులగు అసంఖ్యాక మిత్రకోటిమధ్య, అనూనయమును గూర్చు ప్రపంచ వాస్తవస్థితిని ప్రస్ఫుటముగ మనస్సులకు హత్తుకొనుగు వైశిష్ట్యమయ నికృష్ట బీదజన దృశ్యావలోకమున పూనా కళాశాలలందు పట్టపరీక్షకు జదువుటచే రాజాసాహెబుగారు సర్వవిధముల మానవత్వమును బొందిన ప్రజల స్వామ్యులు గ్రహించగలిగినారు. మన జమీందారులు గుడియందలి అంధబధిర పాషాణవిగ్రహముకంటె హృదయశూన్యులగుటకు, సామాన్య మానవధర్మ వాసనల నెరుగ అసురకల్పులగుటకు వారు ఎదుగు దాస్య పూర్ణవాతావరణము వారికొసంగబడుచున్న నిర్జీవ విద్యావిధానములే ప్రధాన హేతువులు. భవిష్యత్తున తాను పాలింపనున్న ప్రజలతో కలసి మెలసిన గదా వారిభావముల అర్థముచేసికొనగలుగుట. మన జార్జి సార్వభౌములు చిరుత వయస్సునందు నావికుడై అన్నివిధములవారలతో గూడ చెమటూడ్చుటచేతనే నేడు కారుణ్య పూర్ణచక్రవర్తి యని స్తుతింపబడుచున్నారు. ఇప్పుడు వేల్సుయువరాజు సిద్ధార్థునికంటె మెత్తని మనస్సుగలవారై బొగ్గుపనివారి[illegible] హృదయ విదారితమగు వారిదైన్యస్థితిని జూచి కంటతడి బెట్టగలుగుటకు వారికొసంగబడిన విద్యవలనగాక ఇతరము వలన కాజాలదు. ఇట్టివిద్యనే హృదయములేని మనచిల్లర జమీందారుల కొసంగుచో వారు, వారి రాజ్యములుగూడ బాగుపడగలవు.

ఔంధరాజ్యమునగల 60 వేల జనాభాలో కన్నడులు మహారాష్ట్రులున్నను వారికి సౌభ్రాతృసామరస్యముల గూర్చి పరిస్థితిని చక్కబరచిరి. బాలూసాహెబ్‌గారు రాజ్యమునకు రాగానే ఆర్థికస్థితిని చక్కజేసి విద్యను వ్యాపింపజేసిరి. అజ్ఞానతిమిరము సమసిపోగానే రాష్ట్రమున సర్వతోముఖ అభివృద్ధి పొడకట్టినది. పరిశ్రమల పోషించిరి. తన వరుమానము ప్రజలదే అని స్మరించుకొని వారికి అవ్యయమునందు బాధ్యతనొసంగి ప్రాతినిధ్యసభమూలమున ఇంగ్లండులోనై [illegible]డిమాండఫర్డువలె ఇచటపార్లమెంటరీ విధానమును నెలకొల్పిరి. యీమధ్య ఏర్పరుపబడిన ఉపసంఘపు పరిశోధనానుగుణ్యముగ ఐదుసంవత్సరములలో ప్రజకు పాలనమునందు సంపూర్ణ స్వామ్యములనొసంగుటకు ఒక శాసనమునుగావించిరి. భారతీయులు మిలిటరీ కర్చును గూర్చి మాట్లాడుటకే వీలులేకుండ గూడ యీసంస్థానాధీశుడు తనస్వంతకర్చు విషయమునగూడ ప్రజానమాలోచనమునకు అవకాశము నొసంగియున్నారు. అరువది ఏండ్ల వృద్ధులగు యీ మహారాజాగారు "రాజులు దేవాంశ సంభూతులు"అనుటకు యథార్థ నిదర్శనమో అనునట్లు తన బిడ్డలపాలించుచు తోడిరాజులకు ఆదర్శప్రాయులగుచున్నారు.

బాలూసాహెబులవారు యోగవ్యాయామ ప్రవీణులను అందులకై నిజరాజమాన్యమున కొన్ని పాఠశాలల నిర్మించి 'సూర్యనమస్కార విధానమును ప్రత్యేకాంశముగా గరపుచున్నారు.

ఈప్రజానురంజకులగు వీరికి సర్వేశ్వరుడు ఆయురారోగ్యైశ్వర్యముల నొసగి బ్రోచుగావుత మని ప్రార్థించుచున్నాము.

---

## నెల్లూరు కాంగ్రెసు అధ్యక్షుని అరెస్టు.

### నెల్లూరులో విశ్రాంతిభవనము సోదా.

**కాంగ్రెసు ఆఫీసు తెరచుట.**

22 తేది కాంగ్రెసు ఆఫీసు తెరచి అచట యున్నదు వాలంటీర్లు తిమ్మారెడ్డి రమణారెడ్డి కోటప్ప గారలు కూర్చొనియుండ పోలీసువారు వారిద్దరిని అరెస్టుచేసిరి.

**విశ్రాంతిభవనం సోదా.**

22 తేది విశ్రాంతిభవనం అను ఒక హోటలును సోదాచేసి కొన్ని కాగితములను కాంగ్రెసు వారికి అన్నంబెట్టిన లెక్కలను కాంగ్రెసు అధ్యక్షుడు బలరామిరెడ్డిగారి సామానులను పోలీసులు స్వాధీనముచేసికొని పోయిరి.

**అధ్యక్షుని అరెస్టు.**

కాంగ్రెసు సంఘాధ్యక్షులు కాశీ హిందూ విశ్వవిద్యాలయమున ఎల్. ఎల్. బి. విద్యార్థి నిడిముసిలి బలరామిరెడ్డిగారు బి. ఏ. 23 తేది వుదయం అరెస్టుచేయబడిరి. [illegible]లో వీరి యిల్లుగూడ సోదాచేయబడినది.

**అన్నంబెట్టినందులకు కేసు.**

గండవరములో తూమాటి మల్లారెడ్డిగారు వాలంటీర్లకు ఆశ్రయమిచ్చిరను నేరముక్రింద విచారింపబడుదురు,

# సప్రూ జయకరు రాయబారములు
# మహాత్ముడు నెహ్రూ పండితులకు సందేశమంపుట.

**జెయిలులో వున్నవారిపై కేసు.**

ఇప్పుడు జెయిలులోవున్న కొందరిపై ఇంకను మరికొన్ని కేసులు విచారించుటకు వారిని సెంట్రల్ జెయిలునుండి నెల్లూరుకు తీసికొని వచ్చిరి.

కాశా సుబ్బరావుగారి జిల్లాకాంగ్రెసు కాగా వారి యిల్లు సోదాచేసి కొన్ని పత్రికలను పోలీసువారు గొనిపోయిరి

**మంగలివాళ్ళ అరెస్టులు.**

యెల్లాయపాళెం ఉత్సవ సందర్భమున మేళంవాయించిన మంగలివాండ్రను అరెస్టుచేసి ఇక అట్లుచేయమని చెప్పించుకొని వదలిపేసిరి

**ఓసుగంటి రామచంద్రయ్యగారికి శిక్ష.**

ఇప్పటికు చెరయందున్న ఓసుగంటి వెంకట సుబ్బయ్యగారి కనిష్ఠపుత్రుడు రామచంద్రయ్య గారికి 2 ఏండ్లు బోస్టల్ పాఠశాలకు పంపిరి.

కావలిలో మరియొక మయినరును 4 ఏండ్లు బోస్టల్ పాఠశాలకు పంపిరి.

మాచెరుపేటలో మరికొన్ని శిక్షలు జరిగి నట్లు తెలియుచున్నది.

కాంగ్రెసుఆఫీసును పోలీసులు స్వాధీన పరచుకొనిరి.

## మదరాసులో జాతీయ పక్షము.

గాంధిటోపీని కాల్చినందుకు కేసు

2000000 రూపాయల దావా.

**గాంధిటోపి కాల్చినందుకు కేసు.**

కలకత్తాలో శిక్ష బొందిన జగద్బంధు పాంజేగారు తన గాంధిటోపీని టావ్ లక్ అను మేజస్ట్రీటు తీయించి కాల్చివేసినందులకు మేజస్ట్రీటుపై 99-15-0 లకు దావా చేసియున్నారు.

**మదరాసు జాతీయవాదుల పక్షము.**

పూర్వము కాంగ్రెసు పక్షములో నుండిన కోటిరెడ్డి, సత్యమూర్తి, డాక్టరు వరదరాజులు నాయుడు, భక్తవత్సలం, ఎ. రంగస్వామి అయ్యంగారు, సామి వెంకటాచలంశెట్టి మొదలైనవారు ఎన్నికలలో పోటీచేయుటకు జాతీయ పక్షమని స్థాపించిరి. కాంగ్రెసుతో ప్రభుత్వము సంధిచేసి కొనని యెడల పదవుల గ్రహించకుండుట కాంగ్రెసు వారు పాల్గొననిచో రౌండుటేబిలు సమావేశమును బహిష్కరించుట, స్వాతంత్ర్య సమరము పట్ల సానుభూతిని జూపుట మొదలగునవి యీపక్షా దర్శములు.

**భూరిదానము.**

అమెరికా కోటీశ్వరుడు నమురు అధిపతి హార్క్నెస్‌గారు బ్రిటనునందు సాంఘిక విద్యార్థి వృద్ధులకు 20 లక్షల పౌనుల దానముగావించిరి.

**హిందువుల నెవరినిగాని నమ్మరాదు?**

షౌకతాలీగారు అలహాబాదులో భూరి ముస్లిం సభయందు ఉపన్యసించుచు హిందువులలో గాంధీజీతో సహా ఎవరినిగాని ముస్లిం సమస్య విషయమున నమ్ముటకు వీలులేదని నుడివిరి.

**రౌండుటేబిల్ సమావేశము.**

అక్టోబరు మాసమున రౌండుటేబిల్ సమావేశము సెంట్ జేమ్సు హార్మ్యమున జరుగును. ఇచటనే జనవరిలో నావికా నిరాయుధీకరణ సమావేశమైనది.

**ఈజిప్టు కల్లోలము.**

జాతీయవాదుల పురస్కరములలో పోలీసుకు ప్రజకు సంఘర్షణ సంభవించినది. పోర్టు సెయిడు మొదలగు చోట్ల తుపాకుల గాల్చ చాలమందికి దెబ్బలు తగిలినవి. 1000 మందిని అరెస్టుచేసిరి.

---

**శ్రీమతి పొణకా కనకమ్మగారి**

**కారాగార వాసము,**

**నేటికి 31 దినములు.**

---

**సుభాష చంద్రబోసు నిరశన వ్రతము.**

రాజకీయ నిర్బంధితుల పరిగణన మాడమిచే సుభాష చంద్రబోసుగారు జెయిలులో నిరశన వ్రతము నవలంభించిరి. వీరి మార్గము నే యితరులు చాలా మంది అవలంభించిరి.

## శాంతి రాయబారములు.

ఫల ప్రదములగు మాటలు—

దూతల ప్రకటనము.

ఇసనాక రంగారెడ్డిగారికి శిక్ష.

**శాంతి రాయబారములు.**

రాజప్రతినిధి ఇర్విన్ ప్రభువు అనుజ్ఞనుగొని రాయబారముల జరుపుటకు సర్ తేజ్ బహాదూర్ సప్రూ, జయకరుగారలు పూనాకు వెడలిరి. బొంబాయిలో సర్దార్ పటేలుగారితో సంప్రతించిరి. మొదటిదినము యెరవాడ జెయిలులో మధ్యాహ్నం 4 గంటలు మహాత్మునితో సంప్రతించిరి. పోవునప్పుడు సప్రూగారు గాంధీకి కొన్ని ఫలముల గొనిపోయిరి. వివరముల ఏమియు దెలుపలేదు. గాని విశిష్టతరను లభించే నిరాశలుతేక కొన్ని శుభప్రదముగనున్నదని తెలియవచ్చినది.

రెండవదినము మరల 4 గంటలు మున్నటించిరి. అంత శాంతిదూతలు "మేము గాంధిగారితో మాట్లాడి విషయము నంతయు వారియెదుట పెట్టితిమి. మేము మోతీలాల్, జవహరిలాల్ నెహ్రూల కొసంగిన సందేశముగొని అలహాబాదుకు పోవుచున్నాము" అని ప్రకటించిరి వారు బొంబాయిచేర వారికి పెద్దలు స్టేషనులో గొప్ప స్వాగతము నొసంగిరి

రాయబారములకు గాంధి సుముఖుడు గానిదే యీ సందేశ మిచ్చియుండడని భావింపబడుచున్నది. మరియు వైస్రాయికిగూడ యిందు సంబంధ మున్నదని యెన్నబడుచున్నది.

**ఇసనాక రంగారెడ్డిగారికి శిక్ష.**

యల్లాయపాళెం వాస్తవ్యులు ఇసనాక రంగారెడ్డిగారికి 6 మాసములు శిక్ష విధింపబడినది. వాలెంటీర్లు తిమ్మారెడ్డి రమణారెడ్డి, తిరుమూరు కృష్ణారెడ్డి పోట్లపూడి) గారలకు 4 నెలలు శిక్షయు 200 రూపాయలు జరిమానయూ విధింపబడినది. నిడిముసిలి బలరామరెడ్డిగారి కేసు 28 తేదికి వాయిదా వేయబడినది.

**అటవీ సత్యాగ్రహము.**

రాజపూరు, వంశీపూర్, విశే, అకోల, చన్నదపులందు సమష్టి శాసనోల్లంఘనము చేయబడినది. అధికారులు అడ్డిపోయివారితో ఐక్యము కలిగించుకోలేదు. అకోల, సంగామనరులందు ప్రజలు ధనమును చెల్లి పనిరాకరించిరి. యూలాలు జరుగవు.

## గాంధీజీ భగవద్గీతను ఇంగ్లీషు చేయుట.

ఇటలీలో దారుణ భూకంపము—

అమెరికాలో నిప్పులగాలి.

సర్. క్రేరారుగారు తిరిగి వచ్చుట.

**ఇటలీ దారుణ భూకంపము.**

ఇటలీ దక్షిణ భాగమున తీవ్రమైన భూకంపం సంభవించినది. పురాతన నగరమగు నేపిల్సు ప్రాంతమున విశేషనష్టం. ఇప్పటివరకు 276 మంది చనిపోయినట్లు లెక్కింపబడుచున్నది. వెసూవియస్ అగ్నిపర్వతము బ్రద్దలగునట్లున్నది. క్రనికిరోడు పెద్ద వానా గాలివీచింది.

**భీభత్సమైన ఉష్ణగాడ్పు.**

అమెరికాయందు నాలుగురోజులు నిప్పుల గాలివీచింది. దీని తీవ్రతకు ఆరోజమున 300 మందికి పైన చనిపోయిరని ప్రకటింపబడినది.

### మహాత్మునకు గీతను ఇంగ్లీషు లోనికి మార్చుట.

సేగాంవులయందు మహాత్మునకు వసతులు యుంచే చాలకాలమును గడుపుచున్నారు. ప్రస్తుతము 'భగవద్గీత' ఇంగ్లీషులోనికి అనువదించు చున్నారు. ఇప్పటి కీది విశ్రాంతియే. పాలుపో తన వ్రాతలను అను చదించెదరని అశ్రమమునకు వ్రాసిరి.

### రౌండు టేబిల్ సభ ప్రాతినిధ్యము.

భారతీయ రౌండుటేబిల్ సమావేశమునందు డొమినియను ప్రభుత్వముల వారు పాల్గొనవలెనని ఐర్లాండు మ్యాక్డొనాల్డుగారు కామన్సుసభలో ప్రస్తావన మొనరించిరి. పార్లమెంటు ఆగష్టు 1 తేది సమాప్తమై మరల అక్టోబరు 28 తేది కూడును.

### విదేశీ సారాయి అంగడీల కాల్చుట.

కలకత్తాయందు విదేశీ సారాయి అంగడిపై కొందరు రాళ్ళురువ్వి సామునేసి నిప్పుపెట్టిరి. ఆస్తి నష్టములు కల్గినవి. దీనిసంబంధములో 13 మందిని అరెస్టుచేసిరి.

### వంతెన కూలుట.

చైనా ప్రదేశమునందు భారీ కేసినమునకు పెన్నినముల జరుపుచుండ ఒకపెద్ద వంతెన కూలినది. అందు చాలమంది చిక్కుబడిరి. ప్రవాహములో కొట్టుకొని 100 మంది చనిపోయిరి.

### శ్రీరాక్ గారు తిరిగివచ్చుట.

భారత ప్రభుత్వ హోం మెంబరు శేమ్సు క్రెరారుగారు సెలవు ముగియగానే ఇంగ్లండునుండి బయలుదేరి 25 తేది బొంబాయిలో దిగి వెంటనే సిమ్లా వెడలి గ్రహించిరి అచటనే వారు మిగతా నాయకులతో తీర్మ సమాలోచనమును గావించిరి.

### అనంతపురములో శిక్షలు.

తెనాలి తాలూకా అనంతవరములో 14 మందికి ఉప్పుచట్టము క్రింద ఆరునెలల కఠినశిక్ష విధింపబడినది. ఇందు ఇద్దరు స్త్రీలుగలరు. జంపిన వారు ముగ్గురికి 6 నెలల శిక్షవిధింపబడినది.

---

### భారీ భారతీయ పరిశ్రమాలయములు.

బొంబాయిలో ఇండో జర్మను ప్రాడక్ట్సు కార్పొరేషను అను ఒకపెద్ద పరిశ్రమల సంస్థను నూతనముగ నెలకొల్పిరి. భారతీయులతో భాగము పనివారితో దేశమందంతటా కర్మాగారముల నిర్మించుటే దీని ఆశయము. భారత దేశము స్వయముగ నిర్మించుకొను వరకు జర్మనీవస్తువుల గొనుట కేంద్రిక ఆశయము. 200 మిలియను జర్మను సంస్థల కేంద్రమగు బొంబాయి సంస్థ దీనికి సహాయము చేయుచున్నది.

### జవహర్లాల్ నది కార్యనిర్వాహక సభ్యురాలు.

పండిత సుందర్లాల్ గారి స్థానే కాంగ్రెసు కార్యనిర్వాహక సభ్యురాలుగా జవహర్లాల్ నది

శ్రీ కమలాదేవిగారిని అధ్యక్షులు సర్దార్ పటేలు గారు నియమించిరి.

### భారతీయ స్వాతంత్ర్యము—అమెరికా.

అమెరికా సెనేటునందు బ్లెయిన్ గారు బ్రిటీషుపాలనా విధానముల పేర్కొనుచు భారతీయుల సమస్యకు పరిష్కారము గావించుటకు స్టేట్ డిపార్టుమెంటువారు ప్రయత్నించవలయునని ఒక తీర్మానమును ప్రతిపాదించిరి. "మన జాతీయ స్వాతంత్ర్యమువంటి దానికై పొందు ప్రయత్నించుచున్న భారతీయుల హక్కుల విమాత్రము తగ్గించరాదు" అని ఆ తీర్మానమునగలదు,

### ఒక ప్రొఫెసరుకు శిక్ష.

కలకత్తాయందు విద్యార్థులను కళాశాలలకు పోనీకుండా పికెటింగుచేయుచున్నారు గుంపును చెదరగొట్టుటకు పోలీసులు లాఠీల నుపయోగించుటచే చాలమందికి గాయములు తగిలినవి. ఈ అలజడివలన యిప్పుడు జరుగవలసిన పరీక్షలను ఆపి వేసిరి. పికెటింగ్ ఆర్డినెంసుక్రింద ఆశానందవాగ్ అను అచార్యునికి 6 మాసముల కఠినశిక్ష విధింపబడినది.

---

## ఔంధ సంస్థాన ప్రజా స్వామ్యము.

---

శ్రీమత్ బాలాసాహెబులవారి రామరాజ్యము.

---

ఏకేండ్లలో సంపూర్ణ ప్రజా స్వాతంత్ర్యము.

---

సతారా జిల్లాయందుగల స్వల్పసంస్థానమగు ఔంధయందు జరిగిన అభివృద్ధి చాల ఆశ్చర్యకరముగనున్నది. ఈ సంస్థానమునకు అడవులపై కొలదిగ ఆధారపడివచ్చును. ఇందలి 65 వేల ప్రజలలో కన్నడులు మహారాష్ట్రులు సామ్యభావముతో కలసియున్నారు.

### శ్రీమత్ బాలాసాహెబుగారి పాలనము.

రాష్ట్రము అన్ని విధముల వృద్ధిపొందుటకు ప్రస్తుత అధిపతులు శ్రీమత్ బాలాసాహెబ్ పంత్ ప్రతినిధి బి. ఏ. గారి గొప్పబుద్ధి శక్తి పాను భూతులే కారణములు. సింహాసనాధిష్ఠులగుట తోడనే దేశమును చక్కబరచుటకు ప్రారంభించిరి. విద్యాపారిశ్రామిక రాజకీయాభివృద్ధులు ఆశ్చర్యమును కలిగించగలవు. వీరు ప్రజల జాతీయ సాంఘిక భావములకు ప్రోత్సాహమొసగి ప్రజలను ఉన్నతికి గొనివచ్చిరి. 62 ఏండ్ల వృద్ధులగు వీరు యిప్పుడు ప్రజలతండ్రిగా అనురాగపూజలకు పొందుచున్నారు.

### సంపూర్ణ స్వాతంత్ర్యము.

ఇక ఏకేండ్ల లోపల రాజ్యపాలనమును ప్రజలను సంపూర్ణబాధ్యతాయుత పాలనము ఒసంగబడును అని రాజాసాహెబ్ గారు ప్రకటించుచున్నారు.

### సంస్కరణములు.

మొదటి పదిసంవత్సరముల పాలనలో వీరు ఆలుంపరస్థితిని సర్దకలిపి వచ్చినది. ఆర్థికస్థితిని ప్రథమమున చక్కబరచి వృద్ధిచేసిరి. ప్రైమరీవిద్యను నిర్బంధముగను ఉచితముగను చేసిరి. గ్రామపంచాయితీల నెలకొల్పి పరిశ్రమల ప్రోత్సహించి అభివృద్ధికి గొనివచ్చిరి. సంస్థాన ఆదరము చేతనే ఇనుపనాగళ్లకు ప్రసిద్ధికెక్కిన కిర్ లాస్ కార్ కంపెనీ ఓగిలివాడియందలి గ్లాస్ ఫ్యాక్టరీ నెలకొల్పబడినవి.

### రైతుమహాసభ—శాసనసభ.

1920 రాజాగారు స్వయముగనే రైతు మహాసభను గూర్చిరి. మొదట వివిధ విషయముల విమర్శించిరి. కాని 8 ఏండ్లలో యీసభకు శాసనసభాధికారమొసంగబడినది. 1923 లో ఎన్నికల హక్కు ఒసంగి 25 మందిగల ప్రాతినిధ్య సభను ఏర్పరచిరి. 1924 లో సంస్థాన బడ్జెటును నిరాకరించుటకుగూడ అసెంబ్లీకి హక్కు ఒసంగబడినది. 1928 స్త్రీలకెల్లకు ఎన్నికాధికారమొసంగబడినది. ఈసంస్థానమునందలి పెద్దఉద్యోగులు ఒకసంఘముగా నియమింపబడి (సైమను సంఘమువలె.) రాజ్యాంగ విధానమును గూర్చిఒకనివేదికను గావించిరి. ఆనివేదిక యీజూనులో అసెంబ్లీలో పెట్టబడి రాజాసాహెబ్ గారి అనుమతిపై శాసనము గావింపబడినది.

### సంపూర్ణస్వాతంత్ర్యమునొసగు శాసనము.

అంధ్ స్టేట్ ఆక్టు 1 ఆఫ్ 1930 అగు యీ శాసనము ప్రకారము 5 ఏండ్లను ప్రజలకు సంపూర్ణ బాధ్యతాయుత ప్రభుత్వమొసంగబడును. గ్రామము స్వతంత్రమైనరాజకీయవిభాగముగానుండును. అర్థిక పాలక, సివిల్ క్రిమినల్ మొదలగు సర్వాధికారము కలిగియుండును. దీని పైన తాలూకాసభ, సంస్థాన సమితిగలవు. సమితి పెద్ద అధికారముగల సంస్థ. ఒక సెషన్సు డిస్ట్రిక్టు జడ్జీ, ఒక హాయికోర్టు జడ్జీ యుండెదరు. సివిల్ క్రిమినల్ కు సంబంధించిన చిన్న కార్యములన్నిటిని గ్రామ పంచాయతీవారు తాలూకా సభవారు పాలించెదరు. దర్బార్ అను పేర ఒక కార్యనిర్వాహక వర్గముండును అందు శ్రీరాజాసాహెబుగారు ప్రాతినిధ్య సభచే ఎన్నుకోబడిన ఇద్దరు మంత్రులు నామినేటు చేయబడిన మరియొక మంత్రియుందురు. అసెంబ్లీ సభయందు 39 మంది సభ్యులుందురు. అందు 21 మంది ఎన్నిక సభ్యులు 18 మంది నామినేటు చేయబడినవారు కాని 18 లో 8 మంది మాత్రమే ఉద్యోగ గణమునకు చెందినవారుగా నుందురు.

ఈ స్వల్ప సంస్థాన మార్గమును ఇతర సంస్థానములు పెద్ద పెద్ద జమీందారులు అవలంభించిన దేశమున అశాంతియే యుండదు.

ఆక్షేపణలు బాలాసాహెబుగారు మార్గ నిర్మూలనముల గూర్చి పరిశ్రమచేసి పుస్తకము వ్రాసియున్నారు. అది తెలుగునకు గూడ అనువదించబడియున్నది.

---

కౌన్సిల్ ఆఫ్ స్టేటు.

కౌన్సిల్ ఆఫ్ స్టేటు రద్దుచేయబడినట్లు ప్రభుత్వ ప్రకటనము గావింపబడినది.

రాబోవు రాజప్రతినిధి ఎవరు?

ఇంగ్లండులో ఇర్విన్ ప్రభువు తరువాత వైస్రాయిని గూర్చి గుసగుసలు బయలుదేరినవి. జెట్లాండు ప్రభువో, సర్ హెర్బర్టు హ్యామ్యుయల్ గారో నియమింపబడెదరని స్టేట్సుమన్ విలేఖరి వ్రాయుచున్నారు. కానీ, ఇర్విన్ ప్రభువే మరికొంత కాలముండి పోరలదురని సండే హైమ్సు పత్రిక వ్రాయుచున్నది.

---

# జాతీయ ముస్లింల్ సమావేశము.

## పూర్తిగా తీసుకొట్టిన భూమిమీదనే మరల దావా.

వెంకటగిరి సంస్థానంవారి అజాగ్రత్త వర్యలు.

---

జాతీయ ముస్లింసభ.

లక్నోలో డాక్టరు అన్సారీగారి అధ్యక్షత క్రింద ముస్లిం జాతీయవాదులు సమావేశమైరి. మహమ్మదాబాదు మహారాజా, మొదలగు పెద్దలు చాలమందియు స్త్రీలును పాల్గొనిరి.—సైమను నివేదికను ఖండించుచు తీర్మానించిరి. సత్యాగ్రహము అవాంఛనీయమనుయ్యు భారతీయులకు తప్పని సరి అయినదనియు, ఇంతటి త్యాగము తరువాత డొమినియన్ స్టేటసును అంగీకరించ వలసి నదేగాని కాంగ్రెసువారు లేనిదే రౌండుటేబిల్ సభకు పోరాదనియు, ఖయిదీకిపోయిన మహావ్యక్తియుల అభినందించుచు తీర్మానముల గావించిరి.

వెంకటగిరివారి అజాగ్రత్త

చేవాడు ప్రాంతములనుండి ఒక విలేఖరి మా కిట్లు వ్రాయుచున్నారు:—మల్లంపాలావా కాకుమ్మరపాళెం రైతులు యీ మార్చి నెలాఖరున తాలూకా ఆఫీసుకు బోయి 39-వ ఫసలీవరకు గల బాకీలను లెక్కలు జూచుకొని ఆ మొత్తము 384-14-0 బాకీని చెల్లించి రసీదు తీసికొనివచ్చిరి. కానీ యిట్లుండ జూన్ 17 తేదీ యీ రైతులు 35 ఫసలీకి 157 రు. 36 ఫ. కి. 11-6-0 లు, 37 ఫ.కి. 8-8-0 లు 39 ఫ. కి. 9-0-0 బాకీయున్నటు వారిపై సివిల్ దావా చేయబడినట్లు నోటీసులు వచ్చినవి. సంస్థానం డబ్బు దిను ఉద్యోగులెల యింత అజాగ్రత్తగ, వకీల్ను రికార్డులనే చూడక కేసులు జరిగించుట ఆశ్చర్యముగానున్నది. కాని వెంకటగిరి ప్రభువులు ఎప్పుడు పాలనమునందు లోక్యము కలిగించుకోమిచే వారికియిది తెలియక పోవుటలో విశేష మేమియు లేదు.

---

# ఈజిప్టులో నాన్ కో. ఆపరేషను ఉద్యమము.

---

సంస్థానప్రజల మహాసభ.

---

నెల్లూరు మండలమున రాజభక్తి సభలు.

---

ఈజిప్టు కల్లోలము

ఈజిప్టులో జాతీయపక్షమగు వాఫ్దులు సమావేశమై నాహాపాషాగారి ఆధిపత్యమున "జాతీయ మహాసభ" అను నొక నూతనసంస్థను స్థాపించిరి. తమ శాసనాలప్రకారము క్రొత్త ఎన్నికలు జరుగనిచో ! మహాశ్మతి ఉద్యమమునంటి గానిని అసహాయోద్యమమును ప్రారంభించుటకు తీర్మానించుకొనిరి.

అలెగ్జాండ్రియాయందు ఒక పెద్ద ప్రదర్శనము జరుగుచుండ పోలీసువారికి వీరికి సంఘర్షణ జరిగినది. 17 మంది చనిపోయిరి. చాలమందికి దెబ్బలు తగిలినవి. మరుదినము గుంపు కొందరు యూరోపియనులను చంపిరి. అంతః కలహములతో తమకు సంబంధము లేకనియు కాని విదేశీయుల భద్రతకు యిరువాకులవారును బాధ్యతవహింపవలెనని బ్రిటీషువారు తెలియజేయుచున్నారు. రెండు బ్రిటీషు యుద్ధనౌకలు ఈజిప్టుకు పంపబడినవి.

రాజభక్తుల సభలు.

నెల్లూరు మండలమున వివిధ గ్రామములందు జే. వి. సుబ్బరావుగారు రాజభక్తి సభలను జరుపుచు బ్రిటీషు ప్రభుత్వ లాభములనుగూర్చి ఉపన్యసించుచున్నారు.

రౌండుటేబిల్ సభ గతి.

వైస్రాయిగారు రౌండుటేబిల్ సభలో చర్చింపబడు వాటిలో సైమను నివేదిక ఒకటి అగునని ఆ నివేదికాశయమును భంగముగావించిరి. దీనిపై ఇంగ్లండులో కన్సర్వేటివ్ లిబరల్ పక్షములవారు ఏమిటైనను సైమనునివేదికనే ప్రధానము చేయవలయునని ప్రయత్నించుచుండిరి. అందుపై రౌండుటేబిల్ సభలో బ్రిటీషువారి పక్షమున అన్నిపక్షములవారు పాల్గొనవలయునని పట్టుబట్టిరి. అందుపై ... దీనికి లొంగవలసి వచ్చినది. బాల్డ్విన్, చేంబర్లినలు, కన్సర్వేటివ్ పక్షమున, రెడింగ్ ప్రభువు మరియొకరు లిబరల్సు పక్షమున, సభలో పాల్గొందురని యిప్పుడు రూఢిగా తెలియుచున్నది. అప్పుడు భారతదేశమున మితవాదనాయకులు ధీతిని దెలుపుచున్నారు. పటేల్ వాడా గారు ఒక ప్రకటనమును గావించిరి.

రాబోవు ఎన్నికలు సెప్టెంబరు 9 తేది.

మదరాసు ప్రభుత్వమువారు రాబోవు ఎన్నికల తేదీలను నిర్ణయించిరి. శాసనసభకు నామినేషనుల చివర దినము ఆగష్టు 1 తేది స్క్రూటినీ 4 తేది జరుగును. తరువాత పోలింగు సెప్టెంబరు 9 తేది జరుగును. అసెంబ్లీ, స్టేట్ కౌన్సిలుకు ఇవే తారీఖులు.

సంస్థానప్రజల మహాసభ.

సంస్థానప్రజల మహాసభ స్వాగతసంఘమువారు బెంగుళూరునందుగూడి మహాసభను ఆగష్టు 30 తేది బెంగుళూరునందు జరుపుటకు తీర్మానించిరి. అధ్యక్షులుగా అభ్యంకరు, రామదాసు పంతులు, గుండప్పగారలలో ఒకరిని వరించెదరు.

చదువుకొన్నవారి స్వార్జితఆస్తి.

అసెంబ్లీయందు జయకరుగారు ఒక నూతన బిల్లును ప్రవేశపెట్ట అది ఆమోదింపబడినది. ఇంతకు ముందు జాయింటు కుటుంబములో ఒకరిని చదివించిన అతను సంపాదించినది కుటుంబమునకే చెందవలసియుండినది. కాని యిప్పుడు యీ బిల్లు వలన అట్టి ధనము ఆవ్యక్తి స్వంతఆస్తి యగును.

శారదాగారి మరియొక బిల్లు.

హిందూ వితంతువులకు భర్త ఆస్తిలోభాగము రావలయును. ఒక మాతనట్లు రావుసాహెబ్ హరబిలాస శారదాగారు అసెంబ్లీలో ప్రవేశపెట్ట అది సెలెక్టుకమిటీకి పంపబడినది. శారదాగారి బాల్య వివాహనిషేధ చట్టమును కూడ దానినిగూడ ప్రవేశపెట్టిరి.

మిన్నులదన్నే మేడ.

న్యూయార్కునందు ఎంపైర్ స్టేట్ బిల్డింగ్ అని ఒక నూతన భవనమును 1043 అడుగుల ఎత్తున కట్టుచున్నారు. యిప్పట్టి ఉన్నతో అంతయూ నిర్మించుచున్నారు ఇంత ఎత్తుమేడ ప్రపంచమున లేదు.

ఫ్యాషనులు చెప్పినందుకు సాలుకు 10000 పౌనులు.

న్యూయార్కునందు మిస్. వర్జీనియా అను నామె దుస్తుల ఫ్యాషనులను చెప్పినందుకుగా సాలుకు 10 వేల పౌనుల గడించుచున్నది. యిప్పుడు యీమె యూరపునందు సంచారము చేయుచున్నది.

బొంబాయిలో శాంతిసభ.

గవర్నరు వివిధనాయకులతో పూనాయందు సంప్రదించిరి. వారలందరు కాంగ్రెసుతో రాజీచేసికొని ఖయిదీలను వదలవలయును డొమినియన్ స్టేటస్ నొసంగవలయుననియు, సాంఘిక సమస్య తరువాత పరిష్కారము కాగలదనియు నుడివిరి.

పార్లమెంటుసభలో సంక్షోభము

పార్లమెంటులో భారతదేశ విషయమై బ్రోక్వేగారు ప్రశ్నింప ప్రధాని ఆ చర్చకు అవసరములేదనగా కొంత వాగ్వాదము జరిగినది. అంతట బ్రోక్వేగారు అధ్యక్షుని గౌరవింపనందున సస్పెండుచేసిరి. మరియొక సభ్యుడు బెకెట్ గారు విసిగి సభనుండిపోవుచూ సభాచిహ్నమైన గదను ఎత్తుకొనిపోవుచుండ దానిని లాగికొనిరి. ఇంతటి సభావమానము క్రాంవెల్ తదనంతరము జరిగియుండలేదు. దీనికి బెకెట్ గారిని సస్పెండుచేసిరి. లేబరుపక్షమునుండి వీరిని తొలగించుటకు ప్రయత్నములు జరుగుచున్నవి. దీనివలన లేబరులో చీలిక ఏర్పడినది.

**ప్రభువులసభ స్త్రీలహక్కులకు విముఖ మగుట.**

పార్లమెంటు ప్రభులసభలో ఆస్టర్ ప్రభువు స్త్రీలుగూడ ప్రభువులసభలో సభ్యురాండ్రుగా వచ్చును. అను తీర్మానమును గొప్పరీతిగా అది నిరాకరింపబడినది.

**అసెంబ్లీలో గుడ్లగూబలు మాట్లాడు చున్నవి:—**

అసెంబ్లీ జరుగుచుండ బయట కొందరు కిటికీలో గూబలు మాట్లాడుచున్నవని కేకలిడ గయాప్రసాదసింగ్ గారు అది నిజమే అనిరి. అంత అధ్యక్షుడు దానిని ఉపసంహరించుకొనమనగా సింగుగారు నిరాకరించి సభనుండి వెడలిపోయిరి.

**24 మిల్లులు మూసివేయబడుట.**

జేకముల గుడ్డలకర్ల్యాతో స్టాకునిలిచిపోవుటచే బొంబాయిలో 24 మిల్లులు పని నిలిపివేసినవి 70 వేలమంది పనివారు పనిలేకున్నారు

---

(౩-వ పుట తరువాయి.)

వివిధవారల వివరములు:—

| | |
|---|---|
| క్రైస్తవులు, | 46. |
| బ్రాహ్మణులు, | 194/47. |
| బ్రాహ్మణేతరులు, | 1862/167 |
| నిమ్నజాతులు, | 800/63. |
| ఆదిమజాతులు, | 4/5 |
| నేరస్థులు (Criminals) | 3/0. |
| మహమ్మదీయులు, | 430/21. |

పై వారిలో 11 గురు మాత్రము ఉద్యోగస్థుల బిడ్డలు. 891/14 వర్తకుల బిడ్డలు. 154/14 భూస్థితి గలవారిబిడ్డలు. మిగతవారు కూలినాలి చేసికొని, చేతిపనులు చేసికొని జీవించువారిబిడ్డలు.

6 సంవత్సరముల పైబడి 11 సంవత్సరముల వయస్సుగల లోబడినవారు అనగా బడులలో చేరి చదువు కొనవలసినవారు 9400 మందియుండ లెక్కలనుబట్టి చూడ కొంచె మించుమించుగ 3000 మంది మాత్రమే బడులలో చదువుకొనుచున్నట్లు తెలియుచున్నది. తక్కిన వారికి విద్యాభ్యాసము చేయు వసతులు లేవా? వసతులుండియు, వానిని నిరసించెదరా యను సందియము కలుగుట సహజము. ఆ ప్రాంతీయులందరు వారిలో 1000-కి 1 మాత్రమే ధనికుడు. 20 మంది సామాన్యులు. మిగత వారందరును కడు పేదలు. కడుపు నిండ తిండియుండదు. కట్ట బట్టలేదు. వేసంగిలో కొన్ని గ్రామములలో త్రాగ నీరుండదు. బాలురు, ముఖ్యముగ నిమ్నజాతులు, యీ ప్రాంతములో విద్యాభివృద్ధి పెరుగు నాగజముడ పండ్లనే కొక పూట యాహారముగ భుజించుట గన్నారా జూచుచున్నాము. కడుపు కాలచుండ చిలకే మెక్కను. అందుచేత బాలురు, పాఠశాలను త్యజించి నాగజముడు గుట్టలను చేరుచున్నారు. ఉడికనున్నవారి స్థితి ఎట్లున్నదనిన బాలురను గొడ్లుగొదల లోబరికొని పొలముపోయి వాని మేపుకొనివచ్చిన ఫలముగాని, బడిలోనికి పోయి కూర్చొనిన చేయిలాభమని తలచుట— చదువుకొని యుద్యోగములు చేయువారునుట— విద్యయొక్క లాభముల తెలియకుండుట. ఈ కారణములచేతనే బడులయందు గ్రామస్థులకు నిరసనాభావ మెక్కువ.

ఈ తాలూకాలోనుండు బడులు ఎక్కువగ నొకటి రెండు తరగతులు గలవియే. అంతకు పైన బోధించు బడులు బహుస్వల్పము.

ఈ తాలూకాలోనెల్ల యున్నత ప్రాథమిక విద్య నొసంగు శాలయములు, పొదిలివారు, కటిచేడు, దొనకొండయను మూడు గ్రామములలో మాత్రము గలవు. పై తరగతులలో జదువు విద్యార్థులసంఖ్య చాల తక్కువ. దొనకొండలోనుండు బడిమాత్రము బాప్టిస్టుమిషనువారిది. తక్కినవి యందు తాలూకాబోర్డువారివి.

మిషనరీలు మత సంబంధమైన బోధయే గాక విద్యా విధానమునందును శ్రద్ధ వహించు చున్నారు ఆ కారణముచేతనే, నిమ్నజాతుల కింతవఱకైన నీ ప్రాంతముల విద్యాసక్తియున్న దనుట కవకాశము గలిగినది.

పైబడులలో 262 మంది యుపాధ్యాయు లును 33 మంది యుపాధ్యాయినులును పనిచేయు చున్నారు. వీరిలో 89/8 మంది మాత్రమే బోధనాపద్ధతులలో తరిఫీదైనవారు. మిగత వారికి తరిఫీదు లేదు.

1928-29 సంవత్సరంలో బోర్డువారి యాధీనమునందుండు పాఠశాలలకు 10495 రూపాయలును యితర బడులకు 11644 రూపాయలును వ్యయమైనవి.

ఇవిగాక, పరిపాలనాసంఘమువారి యంగీకారమును, ద్రవ్యసహాయమును బొందక నీ తాలూకాలో 15 స్కూలులు పనిచేయుచున్నట్లు తెలిసెడిని. అందుండు విద్యార్థులసంఖ్య 295 మంది. ఈ పాఠశాలలలో కొన్నింటి నటిపల ద్రవ్యసహాయ జాబితాలో చేర్చుకొనినట్లులను తెలియుచున్నది.

ఈ సంవత్సరములో 10 ఉపాధ్యాయ సంఘము లుండినవి. ప్రతి సంఘమును మాసమున కొక పర్యాయము సమావేశమగును. అట్టి తరుణమున బడుల పరీక్షాధికారు లాప్రాంతములలో నుండిన, సంఘ సమావేశములకు హాజరై, కొన్ని నూతన బోధనాపద్ధతుల నుపాధ్యాయుల కుపన్యసించుట వాడుక.

---

(౧-వ పుట తరువాయి.)

అద్భుతములను గాంచి అధోగతి పాలైన దేశమును గొంప ప్రదమగు పానమునకు తెచ్చుటకు సమర్థవంతమగు సత్యదేశాభిమానము అప్పుడె రేకులెత్తగలదు. అట్టి అభిలాషనీయమగు దృశ్యమును కాంచుటకును యితరులకు చూపుటకును కొందరు మాత్రమే నోచుకొనియున్నారు. నలుబది వత్సరముల క్రితము బంకిమచంద్రుడు యీ నరోత్కృష్టమగు పాటను రచించెను. కాని అప్పుడు కొలది మందియే యీ పాట యొక్క ప్రాముఖ్యతను గ్రహించి తాన్నివృత్తి ననుభవించిరి. దీర్ఘకాలము నుండి ఆనందించియుండిన భ్రమలనుండి హఠాత్తుగా మేల్కాంచగనే బెంగాలీలు నలువైపుల వెలుతురునకై వరికించుచు కండ్లపులుముకొనుచు ఆవలించుచునుండ యీవందేమాతర మనుపాటవారికర్ణముల జొచ్చును, మంత్రము ఉచ్ఛరింపబడిన ఒక దినములోనే ఆప్రాంతములోని నఖిల జనుల దేశాభిమాన మతానలంబనులుగ మారిపోయిరి. తల్లి తన్ను తాను వ్యక్తపరచుకొన్నది. ఒకతూరి ఆదృశ్యమును కాన్పించిన తరువాయి మాతృమందిరము నిర్మింపబడి విగ్రహమును స్థాపించి ఆహుతిగ బలినిచ్చువరకు విశ్రాంతిగాని మనో శాంతిగాని దరిద్రతగాని మనకుండజాలవు. ఒక పర్యాయము ఆమనోహర దివ్యదృశ్యమును కాంచి ఆమె అమృతము నొలుకు వచనముల మధురిమను చవిచూచిన ఒక గొప్పజాతి యికమెన్నటికిని. యితరుల నిష్ఠూరపద భారముక్రింద అణగద్రొక్కబడుచు ఊపిరాడక మూలుగుచు యుండుటకు సమ్మతింపనే సమ్మతింపదు.

---

## శాసనసభా యెన్నికలు— వెంకటగిరి కుమార రాజా గారి వాగ్దానము.

---

మాటదప్పుటకు వెనుదీయని ప్రజాప్రతినిధి.

---

మా॥ వెంకటగిరి కుమారరాజా సాహెబుగారు లోగడ శాసనసభకు వెళ్ళుటకు ప్రయత్నించునపుడు జమీందారీ రైతులు కొందరు వారిని దర్శించి "తాము జమీందారులైయుండి రైతులపక్షమున తామెట్లు పోరాడగలరని ప్రశ్నింపగా" తాము రైతుల క్షేమమునకై పాటుబడుటకే శాసనసభకు పోవుచున్నామనియు, రైతులకు తామెప్పుడును ప్రతికూలముగా శాసనసభలో నడచుకొనమనియు తెల విచ్చిరి. "యెస్టేట్సు ల్యాండు ఆక్టు సవరణకు రానున్నది గదా. దాని విషయమున తామెట్లు ప్రవర్తించెదరో"ని ప్రశ్నింపగా "నెల్లూరుజిల్లా జమీందారీ రైతులలో

నుండి కొందిమందిని వక కమిటీగా వేసి అట్టి సమూహము తెలుపరచినపుడు వారిష్ట ప్రకారము తాను ఓటుచేస్తాన"నియు చెప్పిరి. రాపూరుతాలూకా మొదలగు నాలుగు తాలూకాలవారికి "తాను తుంగభద్రా ప్రాజెక్టు తెచ్చి రైతులను బాగుపరచుటకే శాసన సభకు పోవుచున్నాన"నియు వ్రాక్కుచ్చిరి.

పై వాగ్దానముల నన్నిటిని నమ్మి రైతులు చేతులు చేతులు కలుపుకొని యేకఘాటిగా శ్రీవారిని ఓట్లచే అభిషేకించిరి. కాని యీ చెప్పిన మాటలన్నియు ఓట్లపనితీరి యిల్లుచేరిన వెంటనే బొత్తుగా మరచిపోవుట చాలా సంతాపకరము.

నా॥ జిల్లావారి నిరాశ.

శ్రీవారు శాసనసభకు పోవుటకు ముందు తుంగభద్రా ప్రాజెక్టు స్కీములో నెల్లూరుజిల్లాగూడ చేరియుండెను. వీరు శాసనసభ్యులైన వెంటనే సదరు స్కీములోనుండి నెల్లూరుజిల్లాను తీసివేసిరి. శ్రీవారి కృషియొక్క ఫలితమేనా యిది యని యూహించతగియున్నది. శాసనసభలకు వెళ్ళునప్పుడున్న పట్టుదలలో శతాంశమైనను వారికి మనస్సులోయున్నను, తాము జిల్లా ప్రజలచేత (యెట్లానైతేనేం) యెన్నుకోబడితి మనియు వారియెదుట చేసిన వాగ్దానములకు భిన్నముచేసిన రేపు యేమొగము పెట్టుకొని తిరుగ వారియెదుట నిలబడెదమనియు వూహించియున్నచో చేసిన వాగ్దానముల గూర్చి యిసుమంతయైనను కృషిసలుపకుందురా? శాసనసభ్యులిదువురము ఒకటిగానున్నచో జిల్లా ప్రజలందరు మనల నేమి చేయగలరను ధీమసమే వీరియోగ్యతల నాశము చేయుచున్నవి.

రైతులకు చేసిన అపకారములు.

రైతులకిన్ని వాగ్దానముల చేసిన కుమారరాజాగారు శాసనసభలో వీరికి మేలు చేయకున్నమానె కీడు చేయుటకైనను వెనుదీయరైరి. "వీరుచేసిన తప్పులు (1) రైతులలోనుండి కమిటి నొకదానిని వేసి ఆ కమిటి యిష్టప్రకారము తాను అనుసరిస్తానని దానిని మొగించుట. (2) యెస్టేట్సు ల్యాండు ఆక్టు సెలెక్టు కమిటీలో తానొక సభ్యుడుగనుండి ప్రజోపయోగ సవరణల కిష్టపడమిట. (3) విశ్వనాధదాసు మహాశయులుగారు శాసనసభలో ప్రవేశపెట్టిన "ముజరాల" బిల్లుకు వ్యతిరేక ప్రచారమునకు బూనుకొనుట. (4) నెల్లూరు జిల్లా జమీందారీ రైతు సంఘమువారు విశ్వనాధదాసు మహాశయులవారు ప్రవేశపెట్టిన బిల్లు విషయమున తమ అభిప్రాయము తెలుపవలసినదని కోరగా రెడ్డిగారితోపాటు తానును జవాబివ్వక నిరాకరించుట. (5) తుంగభద్ర ప్రాజెక్టు విషయమున ఉదాసీనము వహించుట." యీ విషయములగూర్చి తిరుగా తాను శాసనసభకు నిలుచుటకుముందు తమ సమగ్ర సమాధాన మేమిటో ప్రకటించుట ఉత్తమము. యిప్పటికి చేసిన అపరాధమునకై నాగరిక జనులలో రైతులు తలయెత్తుకొనలేకుండగా తిరుగా తన్ను ఓట్లచే పూజించమని కోరుట యే పాటిధర్మమో శ్రీవారే యోచించుకొనవలెను.

"తనకు గల 862 గ్రామములలో నొక్కదానినైనా ఓట్లపని ముగిసిన వెనుక త్రొక్కిచూడని మహారాజాగారు యీ నాలుగువర్షములుగా తన నాలుగు లక్షల ప్రజలయందును యేమాత్రము దయాదాక్షిణ్యములు చూపక కోర్టులపాలుచేసి నానాబాధలు రైతులు అనుభవించుచున్నను వారి వంకనైనా కన్నెత్తి చూడ నిరాకరించిన మహారాజాగారు, అత్తివరం గ్రామ కాపురస్థులు పుత్తేటి నారాయణరెడ్డిగారి వంటి పెద్దరైతుల మీద సైతము చలవాదితనమున ఉదయ లక్షదావాలుచేసి వారి ధనమాన ప్రాణములు కోర్టుకు ధారబోయుచున్నను వారి విషయమున యించుకేనియు కనికరము చూపజాలకయున్నకుండు మహారాజాగారు నాలుగేసి పసలీలు గడచినను కీలెఖలమీద చేవ్రాలు పెట్టుటకేని తీరుకలేక సంచారము చేయుచుండు మహారాజాగారు, రైతు తన మెట్టభూమిలో స్వంత బావిక్రింద ఆకుతోట వేయగా 1-కి రు 70—0—0 లు. శిస్తును వడ్డించి గుంజి రైతుల విషయమున నిర్మొగమాటను వెల్లడించు మహారాజాగారు సం॥ 1-కి 18 లక్షలు వసూలు చేయుచున్నను తన నాలుగులక్షల ప్రజల వ్యవసాయ విద్య, ఆరోగ్య, విషయములకై చిల్లిదమ్మిడీనైనా వ్యయపెట్టక లక్షలు లక్షలు పోలో ఆటకై కొల్లపెట్టు మహారాజాగారు, తన రాజ్యములో యించు మించు అన్ని చెరువులు, అన్ని జలాధారములు కొన్నితరములుగా రిపేరు లెరుగక భరించరాని శిస్తులు, కోర్టుఖర్చులు, తాబేదార్ల లంచములతో కొంపలు గుల్లలై రైతులు అన్నపేదలై అలమటించుచుండగా యింతకాలము నిద్రాముద్రితులైయున్న మహారాజాగారు, యీ నిర్భాగ్య రైతుల నోటికి సంకెళ్ళు తగిలించి, కండ్లకు గంతలుకట్టి శాసనసభకు తాను ప్రయాణమగుటను యేమాత్రము సహించజాలరని తెలుసుకొనవలెను." కొన్ని సంవత్సరాలుగా యెస్టేట్సు ల్యాండు ఆక్టు సవరణను తెచ్చెదమని నిమిష నిమిషాలు వాయిదాలు వేయుచుండిన మన గవర్నమెంటువారు ప్రజా ప్రతినిధులనుకొనతగిన కాంగ్రెసువారు బహిష్కృతమైన రాబోవు యెన్నికలచే నిర్మించబోవు కౌన్సిలులో యీ ఆక్టు సవరణను పెట్టబోవుచున్నారని తెలియుచున్నది. అందుకనియే జమీందార్లందరు కౌన్సిల్లో దూరుటకు సామానులు తగిలించుకొని సన్నద్ధులగుచున్నారు.

కాబట్టి రైతుసోదరులెల్లరు మేల్కొని తమ ధర్మముల గుర్తెరుగవలెను. చేతులారా ముందుచెడుకొని వెనుక చింతించినందున లాభములేదు. యీదఫా దేశసంక్షోభంలో ప్రజా ప్రాతినిధ్యం వహించడానికి ప్రతివారు జంకుచున్నారు. కాని అట్లని యిన్నకున్నచో చాలాసంవత్సరములుగా ఆతురపడుచున్న ముఖ్య విషయాన్ని జారవిడుచుకొందుము.

గనుక జిల్లా జమీందారీ రైతు సంఘమువారును, జిల్లారైతు సంఘమువారును వెంటనే సమావేశమై ప్రజాపక్ష ప్రతినిధుల నిర్ణయించుదురుగాక.

ఆగష్టు 1 తేదిన నామినేషను లనియు 4 తేదిన అభ్యర్థుల పరిశీలనా నిర్ణయమనియు తెలియుచున్నది. గాన రైతులందరు వెంటనే నిద్రనుండి మేల్కొనవలెను.

"రాముడు"

## స్వరాజ్య సాధన మెద్ది?

ఇప్పుడు కరాచీకాంగ్రెసులో స్వరాజ్యము నమ్ముచూ, రాదా అను సంశయము మాత్రముండదు. విదేశ వస్త్రములను, వస్తువులను బహిష్కరించవలెను. ... పరిశీలించి వారును, వేరు పరిస్థితులను పోరాడినచో తప్పక స్వరాజ్యము సిద్ధించును. ఆ సాధన పద్ధతులన్నియు తెలియు విధానములను "చేతికబని వ ర్తక రహస్యశోధిని" అను గ్రంథమున చూడుడు. ... మా గ్రంథములో 250 రకములైన చేతిపనులను ... లేకయే సులభమయిన మా గ్రంథముల ద్వారా ... యమోఘలాభమును పొంది కోటీశ్వరులు కావచ్చును.

వెల పుస్తకము రు. 1–0–0 మాత్రమే.

## స్త్రీ పురుష ప్రేమ శృంగార రహస్యములు.

... పాశ్చాత్య దేశముల ... కామశాస్త్రములోని సారాంశము. ... నానావిధములగు లీలావినోద ... అనేకములున్నవి.

వెల రు. 1–0–0. [పోస్టుచార్జి ప్రత్యేకం]

మహారాజ పుస్తక భవనము,
12, అరుణాచల మొదలివీధి,
సౌకారుపేట పోస్టు, మదరాసు.



కలరా!! కలరా! కలరా!

కలరా జాడ్యమొంతదారుణ స్థితియందున్నను
వైద్యరత్న పండిత డి. గోపాలాచార్యుల వారి

## కర్పూరాద్యరిష్టము
## విషూచి సంజీవిని వటి

అసమానముగ తృప్తిగనపరచునని 32 వత్సరములుగ యావద్భారతవర్షమునందును విశేషఖ్యాతినందుచున్నది. కలరా సంభవించిన ప్రాంతముల వీనిని ముందుగనే సేకరించి యుంచుకొనుట యుక్తము.

వెల సెట్టు 1 కి రు. 1–2–0.

## ఆయుర్వేదాశ్రమం,

151. గోవిందప్ప నాయకవీధి జిపాలుపెట్టె 287 మదరాసు.
తంతి చిరునామా:—పండిట్ మదరాసు.





## రబ్బరు స్టాంపులు.

మెడల్సు పొందినవి.
వెలసరసము పలమధికము.
త్వరితముగ మేము తయారుచేయుదుము.
తెలియవలసిన మీ సాముల్ల పంపవలెను.
కేటలాగ్ ఉచితము.
ది. మద్రాసు రబ్బరు స్టాంపు కంపెనీ.
తపాలు పెట్టె 74, మద్రాసు.



## అభయభారతీ బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్.

## హెడ్డాఫీసు 1226 ట్రంకురోడ్డు, నెల్లూరు.

అనుమతి పొందబడిన మూలధనము రు. 1,00,000

వాటా 1-కి రు. 5 చొ॥ 20000 వాటాలుగా విభజింపబడినవి. వసూలైన వాటాల మొత్తం రు. 16580

### స్టాచుటరి మీటింగు సహితము జరిగియున్నది.

మన జిల్లాలోని రెడ్డిప్రముఖులను, ధన సంపన్నులును అగు మా॥రా॥రా॥శ్రీ రేబాల పట్టాభిరామిరెడ్డిగారు రాబోవు జనరల్ బాడీ మీటింగునుండి డైరెక్టరుగా నుండుటకు అంగీకరించియున్నారు.

త్వరపడినచో కొలది వాటాలు మాత్రము దొరకును.

(1) ఫిక్సడ్ డిపాజిట్లు నూటికి సం॥ 1-కి రు. 6 మొదలు రు. 9 వరకు వడ్డీ యివ్వబడును.

(2) సేవింగ్సు డిపాజిట్లకు రు. 100-కి సం॥ 1-కి రు. 5 మొదలు వడ్డీ యివ్వబడును.

(3) కరెంటు డిపాజిట్లు యిప్పటికే చాలామంది కట్టియున్నారు.

(4) యీనెల తే 20 ది నుండి బంగారు వెండి నగల అరువులపై సహితము అప్పు లొసంబడుచున్నవి.

ది యూనివర్సల్ బెనిఫిట్ ఫండ్ స్కీము:—ఆగస్టు 1-వ తేదీనుండి ప్రారంభింపబడుచున్నది.

నమ్మకముగా పనిచేయు ఏజంట్లు, సూపర్‌వైజర్లు, ఆర్గనైజర్సు కావలయును.

ఇతర వివరములకు:— మానేజింగ్ డైరెక్టరు, నెల్లూరు.


సంపాదకుడు ప్రకాశకుడు, నెల్లూరు వెంకటాద్రినాయుడు శారదా ముద్రాక్షరశాలలో ముద్రింపబడెను నెల్లూరు.